క్లుప్తంగా

బౌద్ధులకు విజయ దశమి ప్రత్యేకత



బుద్ధ విహార్‌లో బుద్ధవందనం చేస్తున్న గొల్లపల్లి సూర్యారావు తదితరులు

అమలాపురం రూరల్: క్రూర అశోకుడు ధర్మ అశోకుడిగా మారిన రోజు దశమికి ప్రత్యేకత ఉందని బుద్ధవిహార్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజోలు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు.అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో అశోక విజయదశమి దశ దినోత్సవాలు గురువారం నిర్వహించారు. బుద్ధవిహార్ ప్రధాన కార్యదర్శి డీబీ లోక్ ఆధ్వర్యంలో త్రిరత్న బుద్ధ విహార్‌లో బుద్ధవందనం, పంచశీల, అష్టాంగ మార్గ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ బౌద్ధులు విజయదశమి దశ దినోత్సవాలు జరుపుకుంటారని అన్నారు.చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కాశీ రాంబోది, ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

అభయారణ్యంలో పర్యాటకాభివృద్ధికి అవకాశాలు



కోరంగిలో వన్యప్రాణి వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రామచంద్రరావు

తాళ్లరేవు: తీరప్రాంతంలోని కోరింగా అభయారణ్యంలో పర్యాటకాభివృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయని జిల్లా అటవీశాఖాధికారి ఎస్.రామచంద్రరావు తెలిపారు. జిల్లా అటవీశాఖాధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కోరింగా అభయారణ్యాన్ని సందర్శించారు. కోరంగి బయోడైవర్సిటీలో నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాకినాడ డివిజన్ ఫారెస్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత వారోత్సవాల పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. ఫారెస్ట్ అధికారులు ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, దీప్తి, పద్మజ, దుర్గా రాంప్రసాద్, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బీఓలు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

ఐ.పోలవరం: మండల కేంద్రమైన ఐ.పోలవరంలోని కుమ్మర్ల మెరక వీధిలో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రైడే- ఫ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి శుక్రవారం ప్రజలు డ్రైడే పాటించాలని ఆయన అన్నారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. సబ్ యూనిట్ అధికారి పీఎస్‌వీ రాజ్‌కుమార్, ఎంపీహెచ్ఈవో ఎం.వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకుడు కాటాడి రమేష్, హెల్త్ అసిస్టెంట్. శ్రీనివాస్, ఏఎన్ఎం డి. పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఐ.పోలవరం, హెచ్‌డబ్ల్యూసీ సెంటర్, కేసనకుర్రు పీహెచ్‌సీని ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.

ఆటో డ్రైవర్లకు నేడు సాయం పంపిణీ

అమలాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం పేరిట ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కోసం ప్రతి సంవత్సరం రూ. 15వేలు ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఈ నెల 4వ తేదీ సీఎం నిధులను ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో నేరుగా ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాకు జమ చేస్తారని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి మండలస్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో నిర్వహించి ఆటో డ్రైవర్ల సేవలో పథకం విధి విధానాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి దేవుశెట్టి శ్రీనివాసరావు, జీఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టర్‌పై దాడి

అమలాపురం టౌన్: శ్రీరామపురానికి చెందిన మున్సిపల్ కాంట్రాక్టర్ కడలి వెంకటేశ్వరరావుపై స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం దాడి జరిగింది. ఈ ఘటనలో వెంకటేశ్వరరావు తలకు తీవ్రగాయమైంది. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి ఆయనను తరలించారు. తోటి కాంట్రాక్టర్ రాఘవకు చెందిన ఇద్దరు అనుచరులు తనపై కత్తితో దాడి చేశారని బాధిత కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపాలిటీలో చేపట్టిన పెండింగ్ బిల్లులకు సంబంధించి ఇటీవల రాఘవ అనే కాంట్రాక్టర్‌కు రూ. 20 లక్షల బిల్లు మంజూరైంది. దీనిపై మిగతా మున్సిపల్ కాంట్రాక్టర్లు మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్‌ను ఇటీవల కలిసి తమ మొర చెప్పుకున్నారు. అందరికీ బిల్లుల వస్తాయని, కాంట్రాక్టర్లు ఈ విషయంలో ఆందోళన చెందనవసరం లేదని కమిషనర్ వారికి చెప్పారు. గత నెల 27న కాంట్రాక్టర్ రాఘవ ఫోన్ చేసి కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తావా? అంటూ బెదిరించాడని బాధితుడు వెంకటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారని పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. ఈ క్రమంలోనే కాంట్రాక్టర్ రాఘవ తన అనుచరులతో దాడి చేయించాడని బాధితుడు ఆరోపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు తెలిపారు.

యువతను బలిగొంటున్న రోడ్డు ప్రమాదాలు

- అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్న నిర్లక్ష్యం
- యువతను కాపాడేందుకు రవాణాశాఖ చర్యలు
- ముమ్మరంగా తనిఖీలు, జరిమానాలు
- విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్



అమలాపురంలో వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

అమలాపురం రూరల్: రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మంది యువత మృతి చెందుతున్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న చదువుకున్న విద్యార్థులు, యువత అధికంగా మరణిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్ లేకుండా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకుండా మోటార్ బైక్ నడుపుతూ తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందిన వారి సంఖ్య అధికంగా ఉంటోంది. హెల్మెట్ ధరించకుండా, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వేగంగా బైకులు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా రవాణశాఖ, పోలీసులు గుర్తించారు. యువత ప్రమాదాల బారిన పడుతున్నారని గుర్తించిన అంబేడ్కర్ కోనసీమ జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తమ వంతు ప్రయత్నంగా నివారణ చర్యలు చేపట్టారు.

కళాశాలల్లో అవగాహన సదస్సులు

హెల్మెట్ లేకుండా మోటార్ బైక్ నడుపుతూ యువత ప్రమాదాల బారిన పడుతోందని గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా రవాణాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగహన సదస్సులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులందరూ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, వైద్య కళాశాల్లో పోలీసులతో కలిసి రవాణా శాఖ అధికారులు సదస్సులు నిర్వహించారు. ఏడాదిగా సదస్సు నిర్వహిస్తున్నా విద్యార్థుల్లో మార్పు రాకపోవడంతో రవాణాశాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు.

తల్లిదండ్రుల సమక్షంలో యువతకు కౌన్సెలింగ్

రహదారి భద్రత దృష్ట్యా రవాణా శాఖ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా మోటార్ బైక్ నడుపుతూ విద్యార్థులు పట్టుబడితే ఇక నుంచి తల్లిదండ్రులను కూడా ఆర్‌టీఓ కార్యాలయానికి పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. రహదారి భద్రతపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా యువతలో మార్పు కనిపించడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని డీటీఓ ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ చేస్తున్నారు. అపరాధ రుసుము విధించి ఆన్‌లైన్‌లో ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్స్‌లకు దరఖాస్తులు చేయిస్తున్నారు. కళాశాలలు యాజమాన్యాలు 18 ఏళ్లు నిండిన విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, హెల్మెట్ ధరించకుండా మోటార్ బైక్‌పై వచ్చే విద్యార్థులకు కాలేజీ ఆవరణలో పార్కింగ్‌కి అనుమతి ఇవ్వొద్దని సూచించారు. రహదారి భద్రత విషయంలో పిల్లల పూర్తి బాధ్యత తల్లితండ్రులదేనని డీటీఓ తెలిపారు. రహదారి భద్రత ఉల్లంఘన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిస్తున్నారు.

ప్రమాదాల నివారణకు కృషి



ప్రతి విద్యార్థి లైసెన్సు పొందేలా ప్రయత్నిస్తున్నాం. బైక్‌లు కొనుగోలు చేసి విద్యార్థికి ఇవ్వడానికే తల్లిదండ్రులు పరిమితం కాకుండా లైసెన్సు ఉండేలా చర్యలు చేపట్టాలి. హెల్మెట్, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించి జరిమానా విధిస్తున్నాం. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులను కౌన్సెలింగ్ పిలిచి అవగాహన కల్పిస్తున్నాం.

– దేవిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి

తనిఖీలు, జరిమానాలు

అపరాధ రుసుము విధించి, కౌన్సెలింగ్ ఇచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థి తండ్రిపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు కూడా వెనకడుగు వేయబోమని టీడీవో హెచ్చరిస్తున్నారు.అమలాపురంతో పాటు రామచంద్రపురం, కొత్త పేట, ముమ్మిడివరం, రాజోలు, పి.గన్నవరం ప్రధాన రహదారులు, కళాశాలల వద్ద తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యార్థుల ద్విచక్ర నిర్వహించిన తనిఖీల్లో 176 కేసులు కేసులు నమోదు చేశారు. రూ.13 లక్షల జరిమానా విధించారు. 176 మంది విద్యార్థుల మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు. జనవరి నుంచి 100 మంది విద్యార్థులకు నూతన డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చారు.

మాజీ ఎంపీ అనురాధ, కుడుపూడికి సత్కారం



వెంకటేశ్వరబాబును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి



సీఈసీ సభ్యులుగా నియమితులైన అనురాధను అభినందిస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణ

అల్లవరం: వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధను నియమిస్తూ వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఈసీ సభ్యులుగా నియమితులైన మాజీ ఎంపీ అనురాధను మొగళ్ళమూరులోని ఆమె నివాసంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసి, సత్కరించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మీ, బర్రె సీతారత్నం, మాజీ సర్పంచ్ కాండ్రేగుల సత్యనారాయణ, కొనుకు మహేష్ తదితరులు మాజీ ఎంపీ అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఈసీ సభ్యుడిగా కుడుపూడి వెంకటేశ్వరబాబు

అమలాపురం రూరల్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, అమలాపురానికి చెందిన కుడుపూడి వెంకటేశ్వర బాబును పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యుడిగా నియమించారు. బాబు మాజీ జెడ్పీటీసీ సభ్యుడిగా, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్‌గా పని చేశారు. ఈయన భార్య భాగ్యలక్ష్మి అమలాపురం ఎంపీపీగా పనిచేస్తున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిని శుక్రవారం బాబు, ఎంపీపీ భాగ్యలక్ష్మి దంపతులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. బాబును పార్లమెంట్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, అమలాపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుత్తుల చిరంజీవిరావు అభినందించారు.

కార్యకర్తలు డిజిటల్ బుక్‌ను వినియోగించుకోవాలి



గొల్లవిల్లిలో వైఎస్సార్ సీపీ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

ఉప్పలగుప్తం: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వైఎస్సార్ సీపీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తోందని, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్‌ను రూపొందించారని దీని సేవలను పార్టీ నేతలందరూ వినియోగించుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి అన్నారు. మండలంలోని గొల్లవిల్లిలో గురువారం పార్టీ నాయకులతో కలసి డిజిటల్ బుక్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనువాసరావు, సర్పంచులు కడిమి చిన్నవరాజు, జొన్నాడ శ్రీదుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, బూత్ కమిటీల విభాగం జిల్లా అధ్యక్షులు చీకట్ల కిషోర్, జిల్లా కార్యదర్శులు దంగేటి దొరబాబు, పొగాకు శ్రీను, పార్టీ నాయకులు లంకే శ్రీను, సలాది సతీష్, కుంచే స్వామి, భోగిశెట్టి నరసింగరావు, కోరుకొండ కిరణ్, నల్లా నాయుడు, గెడ్డం కిరణ్, నల్లా సూర్యప్రకాష్, జొన్నాడ చిన్నీ, పాలిశెట్టి వీర్రాజు, సలాది పట్టాభి, సాయిబాబు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళులు



అమలాపురంలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ వీరబాబు, వైశ్య సంఘ నేతలు

అమలాపురం టౌన్: మహాత్మాగాంధీ జయంతిని స్థానిక గడియారం స్తంభం సెంటరులో పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గుయవారం ఘనంగా నిర్వహించారు. గడియారం స్తంభం సెంటరులోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ పి.వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైశ్య సంఘం అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, జిల్లా ఆర్య వైశ్య సంఘం సలహాదారుడు వరదా సూరిబాబు, పట్టణ సంఘం కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, యెండూరి వెంకట్రామయ్య తదితరులు గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గడియారం స్తంభం సెంటరులోని గాంధీజీ విగ్రహం వద్ద పట్టణ వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ ఆధ్వర్యం వహించారు. వాకర్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులు కావాలి



శిక్షణకు హాజరైన నూతన ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్ అందజేస్తున్న డీఈఓ సలీం బాషా

అల్లవరం: భావి భారతానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా, సమగ్ర శిక్ష ఏపీసీ మమ్మీ అన్నారు. అల్లవరం మండలం ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇండక్షన్ శిక్షణ నిర్వహించారు. కోఆర్డినేటర్ పి.పుల్లయ్యశర్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈఓ బాషా పాల్గొన్నారు. ఇటీవల ఉపాధ్యాయ వృత్తిలో చేరిన కొత్త ఉపాధ్యాయులు బోధన పద్ధతులు, పరిపాలన విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. శిక్షణ నిర్వాహకులు, సమగ్ర శిక్ష ఏఎంఓ రాంబాబు మాట్లాడుతూ గణితం, ఫిజిక్స్, బయలాజికల్ సైన్సు, సబ్జెక్టులకు సంబంధించి 244 మంది మంది ఉపాధ్యాయులకు 10 మంది రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణకు హాజరైన నూతన ఉపాధ్యాయులకు టీచర్స్ హ్యాండ్ బుక్స్‌ను డీఈఓ సలీం బాషా, మమ్మీ అందజేశారు. అమలాపురం ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశరావు, ఎంఈఓలు, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు

అమలాపురం రూరల్: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సేవ్ గరల్స్ అంశంపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, చిత్రలేఖనం పోటీలను మూడు స్థాయిల్లో నిర్వహించాలని డీఈఓ సలీం బాషా తెలిపారు. 4వతేదీన పాఠశాల స్థాయి, 6న మండల స్థాయి పోటీలు, 7న జిల్లా స్థాయిలో ఆయన నిర్వహించాలని తెలిపారు.

మంచినీటి చెరువులో పూడిక తొలగించాలి



దరియాలతిప్పలో చెరువును పరిశీలించిన మల్లాడి

యానాం: నియోజకవర్గ పరిధిలో దరియాలతిప్ప గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గ్రామ పరిధిలో పూడిక, పిచ్చిమొక్కలతో పేరుకుపోయిన రక్షిత మంచినీటి చెరువు దుర్వాసన వస్తోందని, గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని ఫిర్యాదు అందిందని తెలిపారు. మంచినీటి చెరువును పరిశీలించి పూడిక తొలగించాలని, డ్రెయిజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పీడబ్ల్యూడీ అధికారులకు సూచించారు. ఇటీవల భారీ వర్షాలకు ముంపునకు గురైన పొలాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గిడ్లచంద్రరావు మాజీ వైస్‌చైర్మన్ పెండెం ప్రకాష్ ఇంజినీరు జ్యోతిరాజు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వరూప్ పుట్టినరోజు వేడుకలు



గొల్లవిల్లిలో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ సంపదరావు, పార్టీ నాయకులు

ఉప్పలగుప్తం: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జ్, పీఏపీ సభ్యులు పినిపే విశ్వరూప్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గొల్లవిల్లి భీమేశ్వర ఆడిటోరియంలో కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనువాసరావు, సర్పంచులు కడిమి చిన్నవరాజు, జొన్నాడ శ్రీదుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, బూత్ కమిటీల విభాగం జిల్లా అధ్యక్షులు చీకట్ల కిషోర్, జిల్లా కార్యదర్శులు దంగేటి దొరబాబు, పొగాకు శ్రీను, పార్టీ నాయకులు లంకే శ్రీను, సలాది సతీష్, కుంచే స్వామి, భోగిశెట్టి నరసింగరావు, కోరుకొండ కిరణ్, నల్లా నాయుడు, గెడ్డం కిరణ్, నల్లా సూర్యప్రకాష్, జొన్నాడ చిన్నీ, పాలిశెట్టి వీర్రాజు, సలాది పట్టాభి, సాయిబాబు పాల్గొన్నారు.

కాట్రేనికోన: రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ జన్మదిన వేడుకలు గురువారం కాట్రేనికోనలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసిన నల్లా నరసింహమూర్తి కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కోలాటి సత్యం, గంటి వెంకట సుధాకర్, నల్లా చిన్నాజీ, నల్లా రాంబాబు, నందిక శ్రీను, వడ్డి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శమీ పూజ



నీలపల్లిలో రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

తాళ్లరేవు: శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. గురువారం విజయదశమి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఆలయాల్లో శమీ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాతకోరంగిలోని బాలాత్రిపుర సుందరీ సమేత శ్రీ కురంగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కేఆర్‌కే సాయిప్రసాద్ నేతృత్వంలో జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామంలో ఊరేగించారు. యానాం, గిరియాంపేట రహదారిలోని గ్రాంటు గ్రామంలోని శ్రీ పాలకనకదుర్గమ్మ ఆలయంలో విజయదశమి సందర్భంగా అర్చకులు రాయప్రోలు కామేశ్వర శర్మ అమ్మవారిని రాజరాజేశ్వరీ దేవిగా అలంకరించి పూజలు చేశారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. రాత్రి ఆలయం వద్ద వందలాది మంది భవానీలు అగ్నిగుండం తొక్కారు. నీలపల్లిలో అమ్మవారిని రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి పూజలు చేసారు.

వైభవంగా విజయదశమి వేడుకలు

యానాం: స్థానిక రీజెన్సీ సిరామిక్స్ పరిశ్రమలో ఆ సంస్థ ఎండీ డాక్టర్ జీఎన్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం విజయదశమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్మికులకు అన్నసమారాధన నిర్వహించారు. ఓల్డ్ రాజీవ్‌నగర్ వద్ద పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నసమారాధనను ప్రారంభించారు. కురసాంపేట ఫ్లడ్ బ్యాంక్ రోడ్డు, దరియాలతిప్ప, అబ్దుల్ కలామ్ నగర్, న్యూ రాజీవ్ నగర్, న్యూ బస్టాండ్ ఆటోస్టాండ్, సీతంపేట తదితర ప్రాంతాల్లో ఆయా గ్రామస్తులకు రూ.10వేలు చొప్పున ఎమ్మెల్యే అశోక్ ఆర్థిక సాయం అందజేశారు. యానాం పోలీస్‌స్టేషన్, కోస్టల్ పోలీస్‌స్టేషన్, దరియాలతిప్ప అవుట్ పోస్టుస్టేషన్లలో ఆయుధ పూజ చేశారు. ఎస్పీ వరద రాజన్, సీఐ అడలరసన్, ఎస్సైలు పునీత్‌రాజ్, కట్టా సుబ్బరాజు, శేరునూకరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



యానాం-గిరియాంపేట రహదారిలోని గ్రాంటు గ్రామంలో అగ్నిగుండం తొక్కుతున్న భవానీలు

వీరేశ్వర స్వామి ఆలయంలో శమీ పూజ

ఐ.పోలవరం: విజయదశమిని పురస్కరించుకుని మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో గురువారం జమ్మి వృక్షానికి శమీ పూజ శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు దంపతులు, ధర్మకర్త మండలి సభ్యులు పెన్మత్స రామరాజు, గొల్లపల్లి సునీత, పాటి సీత మహాలక్ష్మి, మద్దాల వెంకటేశ్వర రావు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. ఏర్పాట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వాహణాధికారి వి. సత్యనారాయణ పర్యవేక్షించారు.

మిథున్‌రెడ్డిని కలిసిన పార్టీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్



ఎంపీ మిథున్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ శ్రీకాంత్, పార్టీ నాయకులు

అమలాపురం టౌన్: సెంట్రల్ జైలు నుంచి ఇటీవల బెయిల్‌పై విడుదలైన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ గన్నవరం ఎయిర్ పోర్టులో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మిథున్‌రెడ్డి విడుదల కోసం డాక్టర్ శ్రీకాంత్ పళని సుబ్రహ్మణ్యస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పళని సుబ్రహ్మణ్యస్వామి ప్రసాదాన్ని ఈ సందర్భంగా మిథున్‌రెడ్డికి శ్రీకాంత్ అందజేశారు. కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల పార్టీ నాయకులు ఉండ్రు బాబ్జి, కాశి రామకృష్ణ, తోరం గౌతమ్ రాజా, చింతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై రిసోర్స్ పర్సన్లకు శిక్షణ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం రూరల్: కెరీర్ గైడెన్స్‌పై తొలుత రిసోర్స్ పర్సన్లకి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రిసోర్స్ పర్సన్లు, మామిడికుదురు పూర్వపు విద్యార్థులతో కెరీర్ గైడెన్స్‌పై ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా రిసోర్స్ పర్సన్లకు శిక్షణ పూర్తి చేసి అనంతరం జిల్లాలోని ఒక్కో హైస్కూల్‌కు ఒక స్కూల్ అసిస్టెంట్‌కు మొత్తంగా ఒక నెలలోనే కలెక్టరేట్‌లో ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. తదుపరి శిక్షణ పొందిన వారు తమ స్కూళ్లలో నెలకి రెండు మార్లు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. మమ్మీ, ఏపీవో ఎంఏకే భీమారావు, మామిడికుదురు ఉన్నత పాఠశాల హెచ్ఎం చిరంజీవి, సత్యనారాయణ, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

5న ఆది బేతాళ స్వామి వార్షికోత్సవం

అమలాపురం రూరల్: పేరూరు గ్రామంలో ఈనెల 5వ తేదీ ఆదివారం జై ఆది బేతాళ స్వామి 200వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మొయిల సత్యనారాయణ, సభ్యులు మోటూరి సత్తిబాబు, చవాకుల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 1825లో ప్రారంభమైన ఈ ఉత్సవాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయన్నారు. పేరూరు కాపు యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ

కాట్రేనికోన: కాట్రేనికోన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న 120 మంది విద్యార్థులు ప్రభుత్వ సమగ్ర శిక్ష వృత్తి విద్యా కోర్సులో భాగంగా అగ్రి కల్చరల్, రిటైల్ ఎలక్ట్రానిక్స్, హార్డ్ వేర్ సబెక్టులపై 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసారు. ఉపాధ్యాయులు పి రవివర్మ, ఎం సుధీర్, కె విజయ్ ఆధ్వర్యంలో గత నెల 22 నుంచి ఇప్పటి వరకు కాట్రేనికోనలో శిక్షణ అందించారు. శిక్షణ పొందిన విద్యార్థులు మాట్లాడుతూ మొబైల్ , ఎలక్ట్రానిక్స్ షాపులు, రిటైల్, షాపింగ్ మాల్స్‌లో అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. యజమానులు, కస్టమర్స్‌తో మాట్లాడే విధానం, సంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపర్చుకున్నామన్నారు.

దళితులపై పెరుగుతున్న దాడులు

రాజోలు: దళితులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని జిల్లా దళిత చైతన్య వేదిక అధ్యక్షుడు లిఖితపూడి బుజ్జి అన్నారు. శుక్రవారం తాటిపాకలో మండల దళిత చైతన్య వేదిక సమావేశం అధ్యక్షుడు మందపాటి మధు అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మధురపూడి ఎయిర్‌పోర్టు సమీపంలో దళిత యువకుడిపై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా దేవళ్లంపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటనపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల మురళీకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

మూడో దశ రీసర్వే ప్రారంభం

కొత్తపేట: రెవెన్యూ డివిజన్ పరిధిలో రీసర్వే ప్రాజెక్టు మూడో దశ ప్రక్రియ ప్రారంభించినట్టు ఆర్డీఓ పి.శ్రీకర్ శుక్రవారం తెలిపారు. డివిజన్‌లోని 3 మండలాల పరిధిలో 10 గ్రామాల్లో రీసర్వే ప్రారంభించామన్నారు. అయినవిల్లి మండలం కొండుకుదురు, క్రాప, కె.జగన్నాథపురం, చింతనలంక, అంబాజీపేట మండలం చిరతపూడి, కె.పెదపూడి, పి.గన్నవరం మండలం ముంగండపాలెం, కె.ముంజవరం , కఠారిలంక, మొండెపులంకలో సర్వే జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో భూముల వివరాలు, హద్దులు, యజమానుల సమాచారం ఆధునిక సాంకేతికతతో రీసర్వే చేపడతారని తెలిపారు.